www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

శనివారం
జూలై-25-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 196

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 5

## ఘనంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవం

- భక్తుల సందడితో పండుగ వాతావరణం
- ప్రధాన వీధుల్లో వైభవంగా సాగిన శోభాయాత్ర
- రథయాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా



5






# 'గుల్షన్ క్లబ్' రక్షణకు రంగంలోకి కలెక్టర్!

### సిరి న్యూస్ కథనాలతో కదిలిన యంత్రాంగం

**స్పందించిన జిల్లా కలెక్టర్**

కోట్ల విలువైన ప్రభుత్వ, క్లబ్ ఆస్తులను కాపాడటానికి స్వయంగా రంగంలోకి దిగారు. గుల్షన్ క్లబ్‌ను ఆర్డీవో పరిధి నుండి తప్పించి, ఇకపై సంపూర్ణ పర్యవేక్షణ బాధ్యతలను కలెక్టరే తన సొంత చేతుల్లోకి తీసుకుంటున్నట్లు సమాచారం.

మెదక్ జిల్లా కేంద్రంలోని అత్యంత పురాతన, చారిత్రాత్మక గుల్షన్ క్లబ్‌లో జరుగుతున్న ఆక్రమణలు, అద్దెల ఎగవేత, చట్టవిరుద్ధంగా కట్టబెట్టిన నకిలీ సభ్యత్వాలు, క్లబ్ ఆవరణలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై 'సిరి దినపత్రిక'లో వెలువడిన వరుస కథనాలకు జిల్లా యంత్రాంగంలో తీవ్ర చలనం వచ్చింది.

- (ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)

- గుల్షన్ క్లబ్‌లో అక్రమాలు, సభ్యత్వాల గోల్‌మాల్‌పై 'సిరి' సంచలన కథనాలు
- ఇకపై నేరుగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలోనే చారిత్రాత్మక గుల్షన్ క్లబ్ వ్యవహారాలు
- అక్రమాల గుట్టు తేల్చేందుకు ఫైవ్ మెన్ కమిటీ ఏర్పాటు
- బాధ్యులపై చర్యలు, డిఫాల్టర్ల గుర్తింపు, నూతన కమిటీ ఎన్నికల నిర్వహణకు సమగ్ర విచారణ

3

**డీఆర్ఓ అధ్యక్షతన జెడ్పీ సీఈఓ, డీపీఓ, డీఏఓ, డీసీఓలతో కూడిన ఉన్నత స్థాయి విచారణ బృందం**

## అభివృద్ధి అజెండాతో ఢిల్లీకి.. కేంద్రం వద్దకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



4

**ఢిల్లీలో రెండో రోజు కేంద్ర మంత్రులను కలిసిన బీఆర్ఎస్ ఎంపీ, ఎమ్మెల్యేలు**

- సంగారెడ్డి–జహీరాబాద్ సమగ్ర అభివృద్ధికి వరుస ప్రతిపాదనలు
- వినతులపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, గజేంద్ర సింగ్ షెకావత్,భూపేంద్ర యాదవ్

సంగారెడ్డి, సిరి న్యూస్: సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు శుక్రవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని వారి ఛాంబర్లలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, గజేంద్ర సింగ్ షెకావత్, భూపేంద్ర యాదవ్‌లను వేర్వేరుగా కలిసి తమ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టులపై వినతిపత్రాలు సమర్పించారు.

## ప్రతిభకు ప్రోత్సాహం.. ఉన్నత చదువులకు చేయూత



- కేటీఆర్ జన్మదినం "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమం
- మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు..
- ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థినికి రూ.60 వేల ఆర్థిక సాయం

2

రామచంద్రపురం, జూలై 24 (సిరి న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టి. రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపింది. ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న విద్యార్థులకు చేయూతనందిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.







- కేటీఆర్ జన్మదినం సందర్భంగా "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమం
- మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు..
- ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థినికి రూ. 60 వేల ఆర్థిక సాయం

# ప్రతిభకు ప్రోత్సాహం.. ఉన్నత చదువులకు చేయూత

రామచంద్రపురం, జూలై 24 (సిరి న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టి. రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపింది. ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న విద్యార్థులకు చేయూతనందిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆదర్శ్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన 10 మంది, రెండో సంవత్సరం ఇంటర్మీడియట్‌లో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన 9 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అదే కళాశాలకు చెందిన విద్యార్థిని ప్రతిభ కవే ఢిల్లీ యూనివర్సిటీలో బి.ఏ. ఆనర్స్ కోర్సులో ప్రవేశం పొందినప్పటికీ, హాస్టల్ ఫీజు చెల్లించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఆదర్శ్ రెడ్డి, ఆమె ఉన్నత విద్యకు చేయూతగా రూ.60 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ సభ్యులు ఆదర్శ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డంకి కాకుండా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్యే బలమైన పునాది అని, ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ వంతు సహకారం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ సఫాన్ దేవ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

# వాగు మాయం కాంక్రీట్ సామ్రాజ్యం




- కనుమరుగవుతున్న జల ధార
- ప్రకృతి ప్రాణాన్ని తీస్తూ ఇటుక ఇటుక చేరుస్తూ
- ప్రభుత్వ యంత్రాంగానికి ఇసుక బావి కనిపించట్లేదా?
- నిద్రమత్తులో నీటిపారుదల శాఖ?
- రియల్ ఎస్టేట్ కబంధ హస్తాల్లో ఇసుక భావి వాగు
- చదును చేస్తూ ఉనికిని చంపేస్తూ

**అమీన్పూర్ జులై 24 సిరి న్యూస్**

అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ బీరంగూడ పరిధిలోని ఇసుక బావి వాగు మాయం రెవెన్యూ రికార్డులను ఉపగ్రహ చిత్రాల్లోనూ స్పష్టంగా కనిపించే వాగు ప్రవాహ మార్గాలను కాగితాల్లో రూపుమాపి రాత్రికి రాత్రే సాధారణ భూమిగా మారుస్తున్న వైనం.

### కృత్రిమ వరదలకు రెడ్ కార్పొరేట్


సహజ సిద్ధమైన నీటి ప్రవాహాలను పూడ్చి వేయడం వల్ల స్వల్ప వర్షానికే చుట్టుపక్కల నివాస ప్రాంతాలు కాలనీలు జలమయం అయ్యే ప్రమాదం పొంచి ఉంది.

### అధికారుల మౌనం

మాఫియాకు ధైర్యం కళ్ళముందే ప్రవాహ అంచులను మట్టితో కప్పేస్తూ ప్లాట్లుగా విభజించి వేస్తున్న నీటిపారుదల , రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు.

### అమాయక కొనుగోలు దారులే బలి పశువులు

ఎఫ్టిఎల్ బఫర్ జోన్ నిబంధనలను దాచిపెట్టి అక్రమంగా వాగును పూడ్చి ప్లాట్లు చేసి అమాయకులకు అంటగడుతుండడంతో జీవితకాల కష్టాన్ని కోల్పోతున్న సామాన్యులు. భూగర్భ జలాల విధ్వంసం వర్షపు నీరు భూమిలోకి ఇంకే సహజ నాలాలను మూసివేయడం వల్ల భవిష్యత్తులో తీవ్ర నీటి ఎప్పటికీ పర్యావరణ సమతుల్యత దెబ్బ తినడానికి దారి తీస్తున్న పరిస్థితులు ఏర్పడతాయి.






మెదక్ జిల్లా కేంద్రంలోని అత్యంత పురాతన, చారిత్రాత్మక గుల్షన్ క్లబ్‌లో జరుగుతున్న అక్రమణలు, అద్దెల ఎగవేత, చట్టవిరుద్ధంగా కట్టబెట్టిన నకిలీ సభ్యత్వాలు, క్లబ్ ఆవరణలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై 'సిరి దినపత్రిక'లో వెలువడిన వరుస కథనాలకు జిల్లా యంత్రాంగంలో తీవ్ర చలనం వచ్చింది.
(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్):

# 'గుల్షన్ క్లబ్' రక్షణకు రంగంలోకి కలెక్టర్!

## సిరి న్యూస్ కథనాలతో కదిలిన యంత్రాంగం

- గుల్షన్ క్లబ్‌లో అక్రమాలు, సభ్యత్వాల గోల్‌మాల్‌పై 'సిరి' సంచలన కథనాలు
- ఇకపై నేరుగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలోనే చారిత్రాత్మక గుల్షన్ క్లబ్ వ్యవహారాలు
- అక్రమాల గుట్టు తేల్చేందుకు ఫైవ్ మెన్ కమిటీ ఏర్పాటు
- బాధ్యులపై చర్యలు, డిఫాల్టర్ల గుర్తింపు, నూతన కమిటీ ఎన్నికల నిర్వహణకు సమగ్ర విచారణ

### స్పందించిన జిల్లా కలెక్టర్

**కోట్ల విలువైన ప్రభుత్వ, క్లబ్ ఆస్తులను కాపాడటానికి స్వయంగా రంగంలోకి దిగారు. గుల్షన్ క్లబ్‌ను ఆర్డీవో పరిధి నుండి తప్పించి, ఇకపై సంపూర్ణ పర్యవేక్షణ బాధ్యతలను కలెక్టరే తన సొంత చేతుల్లోకి తీసుకుంటున్నట్లు సమాచారం.**

### డీఆర్ఓ అధ్యక్షతన జెడ్పీ సీఈఓ, డీపీఓ, డీఏఓ, డీసీఓలతో కూడిన ఉన్నత స్థాయి విచారణ బృందం

### ఫైవ్ మెన్ కమిటీ ఏర్పాటు.. సోమవారం నుండే ఎంక్వైరీ..

క్లబ్‌లో చోటుచేసుకున్న అక్రమాలు, నిధుల మళ్లింపుపై పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన, జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఆడిట్ ఆఫీసర్, జిల్లా సహకార అధికారితో కూడిన అత్యున్నత ఫైవ్ మెన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఐదుగురు అధికారుల బృందం రాబోయే సోమవారం నుండి క్లబ్ ప్రాంగణంలో సమగ్ర ఎంక్వైరీ ప్రారంభించనుంది. బైలాలోని అంశాలను సైతం పూర్తిగా పరిశీలించనున్నారు.

### విచారణలో తేల్చనున్న కీలక అంశాలు..

క్లబ్‌కు సంబంధించిన ప్రతీ చిన్న అంశాన్ని నిశితంగా పరిశీలించనున్నారు. గుల్షన్ క్లబ్‌కు చెందిన మొత్తం ఆస్తులు ఎన్ని? వాటి అసలు విస్తీర్ణం ఎంత? గత కొన్నేళ్లుగా క్లబ్‌కు వస్తున్న రాబడి ఎంత? చేస్తున్న ఖర్చులు ఎంత? బైలా నిబంధనల ప్రకారం చెల్లుబాటయ్యే అసలైన సభ్యత్వాలు ఎన్ని? నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన అక్రమ సభ్యత్వాలు ఎన్ని? క్లబ్ కిరాయిలు, బకాయిలు ఎగ్గొట్టిన డిఫాల్టర్లు ఎంతమంది ఉన్నారు? వారు ఎన్ని సంవత్సరాల నుండి బకాయి పడ్డారు? గత కొన్నేళ్లుగా జరిగిన ఆర్థిక లావాదేవీలు, ఆడిట్ పరిశీలనల రికార్డులను కమిటీ క్షుణ్ణంగా తనిఖీ చేయనుంది.

### సభ్యుల ఫిర్యాదుల స్వీకరణ..

ఈ విచారణ ప్రక్రియలో భాగంలో క్లబ్ అభివృద్ధికి, సంస్కరణలకు కావలసిన వినతిపత్రాలను, అక్రమాలపై బాధితులు, ప్రాథమిక సభ్యులు ఇచ్చే ఫిర్యాదులను నేరుగా స్వీకరిస్తామని డీఆర్ఓ వెల్లడించారు. క్లబ్ ప్రాథమిక సభ్యులలో ప్రతీ ఒక్కరితో ప్రత్యేకంగా చర్చించి, అత్యంత పారదర్శకంగా విచారణ చేపట్టి వీలైనంత త్వరగా కలెక్టర్‌కు పూర్తిస్థాయి నివేదిక అందజేస్తామన్నారు. ఇకపై కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలోనే విచారణ ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందని, నివేదిక ఆధారంగా అక్రమార్కులపై చర్యలు తీసుకుంటూనే.. క్లబ్‌కు త్వరితగతిన పారదర్శక పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి పూర్వ వైభవం తీసుకువస్తామని అధికారులు స్పష్టం చేశారు. 'సిరి న్యూస్' వరుస కథనాలతో ఏళ్ల తరబడి పట్టిపీడిస్తున్న గుల్షన్ క్లబ్ అక్రమాలపై కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సభ్యులు, మెదక్ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.













### అభివృద్ధి అజెండాతో ఢిల్లీకి..

# కేంద్రం వద్దకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**ఢిల్లీలో రెండో రోజు కేంద్ర మంత్రులను కలిసిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు**

- సంగారెడ్డి–జహీరాబాద్ సమగ్ర అభివృద్ధికి వరుస ప్రతిపాదనలు
- ఎన్‌హెచ్–65పై ప్రమాదాల నివారణకు ఫ్లైఓవర్ల నిర్మాణం
- నిజాంపూర్ ఎక్స్ రోడ్, అరూర్ జంక్షన్ల వద్ద ఫ్లైఓవర్లకు వినతి
- నందికంది, కలబ్‌గూర్ పురాతన ఆలయాలకు హెరిటేజ్ హోదా ఇవ్వండి
- మంజీరా డ్యాంను జాతీయస్థాయి ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలి
- మంజీరా వెట్‌ల్యాండ్‌కు రామ్‌సార్ గుర్తింపు తీసుకురావాలని విజ్ఞప్తి
- కొండాపూర్ పురావస్తు మ్యూజియాన్ని జాతీయస్థాయిలో అభివృద్ధి చేయాలి
- ప్రజా భద్రత, పర్యాటకాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం
- కేంద్ర మంత్రులకు పలు అభివృద్ధి ప్రతిపాదనలు అందజేసిన ఎమ్మెల్యేలు
- వినతులపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ,గజేంద్ర సింగ్ షెకావత్,భూపేంద్ర యాదవ్

**సంగారెడ్డి, సిరి న్యూస్: సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు శుక్రవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని వారి ఛాంబర్లలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, గజేంద్ర సింగ్ షెకావత్, భూపేంద్ర యాదవ్‌లను వేర్వేరుగా కలిసి తమ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టులపై వినతి పత్రాలు సమర్పించారు.**

## ఫ్లైఓవర్ల నిర్మాణానికి వినతి

జాతీయ రహదారి-65పై సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నిజాంపూర్ ఎక్స్ రోడ్, ఆరూర్ గ్రామ జంక్షన్ల వద్ద వెంటనే ఫ్లైఓవర్లు (గ్రేడ్ సెపరేటర్లు) నిర్మించాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. నిజాంపూర్ ఎక్స్ రోడ్ అనేది ముబారక్‌పూర్, వెల్టూర్, నిజాంపూర్, కొల్కూర్, పొట్టిపల్లి, మాచిరెడ్డిపల్లి గ్రామాలను అనుసంధానించే కీలక కూడలి అని, అలాగే ఆరూరు జంక్షన్ కూడా పరిసర గ్రామాలను జాతీయ రహదారితో కలిపే ప్రధాన మార్గమని వివరించారు. ఈ కూడళ్ల మీదుగా నిత్యం భారీ సరుకు రవాణా వాహనాలు, స్కూల్ బస్సులు, వ్యవసాయ వాహనాలు పెద్ద ఎత్తున రాకపోకలు సాగిస్తుంటాయని, ఫ్లైఓవర్లు లేకపోవడం వల్ల తరచూ జరుగుతున్న ఘోర ప్రమాదాల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు జాతీయ రహదారి అభివృద్ధి కార్యక్రమం కింద ఫ్లైఓవర్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, తక్షణమే పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పురాతన ఆలయాలకు పర్యాటక హంగులు

సంగారెడ్డి మండలంలోని కలబ్‌గూర్, సదాశివపేట మండలంలోని నందికండి గ్రామాల్లో ఉన్న ప్రాచీన పురావస్తు దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కోరారు. ముఖ్యంగా 11వ శతాబ్దానికి చెందిన నందికంది దేవాలయం భారత పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న అరుదైన చారిత్రక కట్టడమని, దేశ నలుమూలల నుంచి వచ్చే పరిశోధకులు, పర్యాటకులు, భక్తుల కోసం అక్కడ సరైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాచీన దేవాలయాల వద్ద అప్రోచ్ రోడ్లు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వెలుగులు, ల్యాండ్‌స్కేపింగ్, చారిత్రక సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని, కేంద్రం అమలు చేస్తున్న వారసత్వ, ఆధ్యాత్మిక పర్యాటక పథకాల్లో వీటిని చేర్చి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.



## కొండాపూర్ మ్యూజియం ఆధునీకరణ

సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ పురావస్తు మ్యూజియంను ఆధునీకరించి జాతీయ స్థాయి వారసత్వ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు మరో ప్రత్యేక వినతిపత్రాన్ని సమర్పించారు. శాతవాహన కాలానికి చెందిన అమూల్యమైన పురావస్తు సంపదకు నిలయమైన ఈ మ్యూజియంలో మట్టి పాత్రలు, బౌద్ధ-హిందూ శిల్పాలు, నాణేలు, పూసలు, బుద్ధపాదం, శాసనాలు వంటి అరుదైన చారిత్రక వస్తువులు భద్రపరచబడి ఉన్నాయని వివరించారు. మ్యూజియాన్ని ఆధునీకరించి డిజిటల్ గ్యాలరీలు, ఇంటరాక్టివ్ ఎగ్జిబిషన్లు, విజిటర్ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ల్యాండ్‌స్కేపింగ్, సుందరీకరణ, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, క్యాఫెటేరియా, పరిశోధన & విద్యా కేంద్రాలు, హస్తకళల విక్రయ కేంద్రాలు, జ్ఞాపికల దుకాణాలు ఏర్పాటు చేసి కేంద్ర హెరిటేజ్ టూరిజం సర్క్యూట్‌లో చేర్చి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మంజీరాకు రామ్‌సార్ గుర్తింపు

**సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు సాగు, తాగునీరు అందించే అత్యంత కీలకమైన మంజీరా డ్యాంను కేంద్ర ప్రభుత్వ 'అమృత్ ధరోహర్' పథకం కింద జాతీయ స్థాయి ఎకోటూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కోరారు. మంజీరా వన్యప్రాణి అభయారణ్యం సుమారు 313 పక్షి జాతులకు, వీటిలో 117 వలస పక్షుల నిలయమని, డ్యాంలోని 9 సహజ ద్వీపాలు పక్షులు, ఇతర వన్యప్రాణుల సంతానోత్పత్తికి ఎంతో అనువైన ఆవాసాలుగా ఉన్నాయని తెలిపారు. పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ఇక్కడ ఎకోటూరిజం పార్క్, బర్డ్ వాచింగ్ టవర్లు, నేచర్ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, పర్యావరణ హిత బోటింగ్, సైక్లింగ్, వాకింగ్ ట్రాక్‌లు, క్యాంపింగ్ కాటేజీలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. మంజీరా వెట్‌ల్యాండ్‌కు ప్రతిష్టాత్మక 'రామ్‌సార్' గుర్తింపు తీసుకురావాలని, తద్వారా జీవవైవిధ్య పరిరక్షణతో పాటు పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.**

## కేంద్ర మంత్రుల సానుకూల స్పందన

ప్రజల ప్రాణ భద్రత, చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యావరణ పర్యాటకం ప్రాముఖ్యతను వివరిస్తూ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు చేసిన ప్రతిపాదనలను కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, గజేంద్ర సింగ్ షెకావత్, భూపేంద్ర యాదవ్‌లు సావధానంగా విన్నారు. ఈ మూడు కీలక ప్రాజెక్టుల అభివృద్ధిపై వారు సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, భాస్కర్ ఉన్నారు.







# ఘనంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవం

- భక్తుల సందడితో పండుగ వాతావరణం
- ప్రధాన వీధుల్లో వైభవంగా సాగిన శోభాయాత్ర
- రథయాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా
- రథయాత్రకు రంగు రంగుల ముగ్గులతో ఘన స్వాగతం పలికిన మహిళలు
- భజనలు, కోలాటాలు, హరినామ సంకీర్తనలతో మారుమోగిన పట్టణం
- హరే కృష్ణ సత్సంగము రామాయంపేట ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు



**రామాయంపేట, జూలై 24 (సిరి న్యూస్)** శ్రీ శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవము.. స్వామివారి నామస్మరణతో రామాయంపేట పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. హరే కృష్ణ సత్సంగము రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జగన్నాథ రథయాత్ర మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ప్రారంభమైన రథయాత్ర రాత్రి వరకు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొన సాగింది. ఆర్యవైశ్య భవనం నుండి ప్రారంభమైన రథ యాత్ర గాంధీ చౌక్, పొట్టి శ్రీరాములు విగ్రహం, మెదక్ రోడ్డు, బస్టాండ్ ప్రాంతం, వివేకానంద విగ్రహం, సీతయ్య గుడి మీదుగా తిరిగి ఆర్యవైశ్య భవన్ కు రాత్రి చేరుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జగన్నాథ స్వామి వారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి రథయాత్రను ప్రారంభించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగుతూ స్వామివారి నామస్మరణ చేశారు. 'జై జగన్నాథ్' హరే కృష్ణ నినాదాలతో పట్టణంలోని ప్రధాన వీధులు మారుమోగాయి. రథయాత్రలో భజనలు, హరినామ సంకీర్తనలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల కీర్తనలు, భజన బృందాల ఆధ్యాత్మిక గీతాలతో పరిసర ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. మహిళలు, యువత, చిన్నారులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్నాథ స్వామివారిని దర్శించుకుని పూజ లు నిర్వహించారు. రథయాత్ర సాగిన మార్గంలో భక్తు లు స్వామివారికి పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ప్రధాన వీధులు కిక్కిరిశాయి. రథయాత్ర సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో భక్తులకు స్వాగతం పలుకుతూ ఏర్పాట్లు చేశారు. జగన్నాథ రథయాత్రను విజయవంతం చేసేందుకు హరే కృష్ణ సత్సం గము రామాయంపేట ప్రతినిధులు, సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. రథయాత్రలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేశారు. జగన్నాథ స్వామివారి నామస్మరణతో రామాయంపేట పట్టణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తుల ఉత్సాహం, భజనలు, కోలాటాలు, హరినామ సంకీర్తనలతో సాగిన రథయాత్ర అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. భక్తిశ్రద్ధల తో నిర్వహించిన ఈ జగన్నాథ రథయాత్ర మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది.

## రంగు రంగుల ముగ్గులతో ఘన స్వాగతం..

శుక్రవారం నాడు రామాయంపేట పట్టణానికి చేరుకున్న శ్రీ శ్రీ జగన్నాథ రథయాత్రకు మహిళలు రంగురంగుల ముగ్గులతో ఘన స్వాగతం పలికారు, జగన్నాథుని రథయాత్ర రామాయంపేట తొలిసారిగా రావడంతో భక్తులు, ప్రజలు పరవశించి పోయారు. మహిళలు ప్రధాన చౌరస్తాలో రంగవల్లుల ముగ్గులతో అలంకరించి స్వామి రథయాత్ర ఘన స్వాగతం పలికారు. స్థానిక ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బొమ్మల లావణ్య శేఖర్ తో పాటు పలువురు మహిళలు రంగురంగుల ముగ్గులను వేస్తూ కనిపించారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవన్, పొట్టి శ్రీరాములు విగ్రహం, గాంధీ చౌక్, సిద్దిపేట, మెదక్ చౌరస్తాలతో పాటు వైశ్య భవనం వద్ద వివిధ రకాల ముగ్గులను వేశారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తాతో పాటు పలువురు కౌన్సిలర్ లు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామాల సర్పంచులు రథయాత్రలో పాల్గొని జగన్నాథుని సేవలో తరించారు. రథయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ పులిహోర ప్రసాదంతో పాటు లడ్డూను కూడా అందజేశారు. రాత్రి వైశ్య భవనంలో సంకీర్తన0, 108 బోగ నైవేద్యం, మహా హారతి తర్వాత వచ్చిన వారందరికీ అల్పాహార మహా ప్రసాదం పంపిణీ చేశారు. రథయాత్రకు వచ్చిన భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని నిర్వాహకులు శ్రీ రంగా తీర్థ దాసు, దారం శంకర్, ఏలూri రవీందర్, రేషన్ డీలర్ తోట శ్రీనివాస్. పబ్బ సత్యం గుప్తా, ఇమ్మడి శ్రీనివాస్ గుప్తా, ఎని శెట్టి అశోక్ గుప్తా, చొల్లేటి సంతోష్, గుండు సత్యనారాయణ, పల్లెర్ల రమేష్, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బొమ్మల లావణ్య శేఖర్ తెలిపారు.





